డా॥ బి. వి. పట్టాభిరామ్

# ఎదగడానికి 7 మెట్లు

1

ఆత్మవిశ్వాసం

స్వయంకృషి

దేశభక్తి

ఆత్మాభిమానం

మనోబలం

పట్టుదల

క్రమశిక్షణ



## క్రమశిక్షణ

360-922
360-922
పట్టాభి -ఎదగ
128602
పట్టాభి-ఎదగ
128602


ఎమెస్కో

# క్రమశిక్షణ

1923లో కాకినాడలో అఖిల భారత కాంగ్రెస్ సమావేశం జరిగింది ముఖద్వారంవద్ద 14 ఏళ్ళ అమ్మాయి అతిధుల ఆహ్వానపత్రం తీసుకుని లోపలికి పంపుతూంది ఇంతలో ఒక వ్యక్తి లోపలికి వెళ్ళబోతూంటే ఆపి "టికెట్ ప్లీజ్" అంది దానికి ఆయన "టికెట్టా?" అన్నారు.

"అవును టికెట్ లేకపోతే లోపలికి వెళ్ళేది లేదు" అంది గట్టిగా

అది చూసి లోపలినుంచి ఒకాయన పరుగెత్తుకుంటూ వచ్చి "ఆయనెవరనుకుంటున్నావ్? జవహర్‌లాల్ నెహ్రూ" అని చెప్పాడు



దానికి నెహ్రూ "ఆమె తప్పేంలేదు. ఆమె డ్యూటీ ఆమె చేసింది. మనకు అలాంటివాళ్ళే కావాలి" అంటూ నవ్వుతూ టికెట్ కొని లోపలికెళ్ళారు


ఆమె పేరు దుర్గాబాయి 1909 జూలై 15న రాజమండ్రిలో జన్మించింది శ్రీరామారావు, కృష్ణవేణమ్మలు ఆమె తల్లిదండ్రులు వారిది చాలా సాంప్రదాయ కుటుంబం

ఆ రోజుల్లో ఆడపిల్లల్ని బడికి పంపే ఆచారం లేదు ఏదో భర్తకు వండిపెడితే చాలనుకునే రోజులు


కానీ దుర్గాబాయి

"నేనేమైనా చదువుకుంటాను

నన్ను చదివించండి" అని పట్టుపట్టింది.



దుర్గాబాయి ఏదనుకుంటే అది జరగాల్సిందే అయితే అది న్యాయమైనదే అయి ఉండేది ఆమె తల్లి కృష్ణవేణమ్మకు హిందీ భాషలో బాగా ప్రావీణ్యముంది ఆమె తండ్రి మనోహరంగారు పోలీసుశాఖలో పెద్ద ఉద్యోగంలో ఉండేవారు ఊరూరా తిరగటంవలన హిందీకూడా వచ్చింది కూతురికి ఆమె హిందీ నేర్పింది





దుర్గాబాయికి చదువుపై మక్కువ వలన హిందీ అనతికాలంలో నేర్చుకుంది పన్నెండేళ్ళకే చుట్టూ ఉన్న పిల్లలను పోగేసి హిందీ ట్యూషన్లు చెప్పటం ప్రారంభించింది. హిందీభాషలో గట్టి పట్టు సాధించింది బహుశః ఆ అర్హతే ఆమెను జాతీయస్థాయికి తీసుకువెళ్లింది. ఆ భాష మర్చిపోకుండా ఉండాలని, తల్లిదండ్రులతో హిందీ మాట్లాడేది వారు కూడా సంతోషంగా మాట్లాడేవారు అలాగని తెలుగుని నిర్లక్ష్యం చేయలేదు



అనంతరం వారి కుటుంబం కాకినాడకు తరలింది. అక్కడ కూడా పిల్లల్ని, ముఖ్యంగా ఆడపిల్లల్ని పోగుచేసి, వారికి చదువు ప్రాధాన్యత తెలిపేది. చదువుకుంటే మనంకూడా పెద్ద పెద్ద ఆఫీసర్లు, కలెక్టర్లు, డాక్టర్లు కావొచ్చని చెప్పేది అది విని కొందరు పెద్దలు తమలో తాము "పిచ్చిపిల్ల" అని నవ్వుకునేవారు.

ఇతరుల విమర్శలు, హేళనలు పట్టించుకోలేదు క్రమశిక్షణతో కృషిచేస్తే ఆడవాళ్ళైనా, మగవాళ్ళైనా ఒక్కటేనని ఆమె తన తోటిపిల్లలతో చెప్పేది బాల్యంలో ఆమె అలవర్చుకున్న క్రమశిక్షణ తరువాతి జీవితంలో ఆమెకు చాలా ఉపయోగపడింది.







దుర్గాబాయి “బాలికానిలయం” అనే సంస్థను స్థాపించింది  ఆమెకు తోడుగా తల్లి కృష్ణవేణమ్మ, కందా పాపాయమ్మ, మాణిక్యాంబలు కూడా చేతులు కలిపారు  మహిళలు కేవలం భర్తకు సేవచేసే పరిచారికలుగా మిగలకూడదు  వారు కూడా మగవారితో సమానంగా ప్రభుత్వంలో పాలుపంచుకోవాలనే నినాదంతో వారిలో చైతన్యం కలిగించింది

ఆరోజుల్లో గాంధీ ప్రసంగాల గురించి ఆమె విన్నది పవిత్ర భారతదేశం పరాధీనంలో ఉండటం కూడా ఆమె జీర్ణించుకోలేకపోయింది బానిసత్వం నుండి భారతదేశం బయటపడాలని నిర్ణయించుకుని రాజకీయాల్లో చేరింది

గాంధీజీ, నెహ్రూ వంటి నాయకులకు ఉత్తరాలు రాసింది పరిచయం పెంచుకుంది వారుకూడా ఆమె పట్టుదల, దీక్ష చూసి ఉత్సాహపరిచేవారు



ఆవిధంగా ఆమెలోని నాయకత్వ లక్షణాలు రోజురోజుకీ మెరుగులు దిద్దుకున్నాయి అవి ఒక సత్తా గల కార్యకర్తగా నిలబెట్టాయి గాంధీజీ పిలుపునందుకుని, రాట్నాలపై ఖాదీ వడికింది ఖాదీ వస్త్రాలు ధరించింది. దేశభక్తి గీతాలు పాడటం నేర్చు కుంది ఆవిధంగా ఆరువందలమంది స్త్రీలను వలంటీర్లుగా తయారుచేసింది ఆరోజుల్లో ఆడవారు అంత సంఖ్యలో రావటం విశేషం



1923లో కాకినాడలో కాం(గెసు మహాసభలు జరిగాయి  ఆమె గాంధీగారిని కలిసి, తన కార్యకర్తలను పరిచయం చేసింది  ఆరోజుల్లో ఒక మహిళ అంత చురుకుగా ఉండటం ఆశ్చర్యమే

గాంధీగారు ఆమె హిందీ విని ముచ్చటపడ్డారు  "ఏదీ ఈరోజు నా హిందీ ప్రసంగాన్ని తెలుగులోకి అనువదించు" అని అడిగారు. ఆ రోజు ప్రసంగం ఆమె చాలా బాగా అనువదించింది  చక్కని సామెతలతో ప్రజలకు అర్ధమయ్యేలాగ చెప్పింది  గాంధీజీ చాలా సంతోషించారు




ఆరోజునుండి గాంధీ దక్షిణప్రాంతం వస్తే దుర్గాబాయి ఉండాలనే వారు తరువాత ఆమె కాకినాడ నుండి మద్రాసుకి మకాం మార్చింది దేశ స్వాతంత్ర్యం సాధించేవరకు నిద్రపోను అని శపథం చేసింది.

మద్రాసులో రాజాజీ, టంగుటూరి ప్రకాశంలను కలిసింది వారి నేతృత్వంలో ఉప్పు సత్యాగ్రహాలు, ఇతర నిరసనలు చేసింది

దాంతో ఆమె మూడుసార్లు జైలుకి కూడా వెళ్ళారు

అయినా ఆమె అదరలేదు, బెదరలేదు



అప్పటికే కొందరు బంధువులు, “నీకెందుకీ రాజకీయాలు? అవన్నీ మగవాళ్ళు చూసుకుంటారు  పెళ్ళి చేసుకుని హాయిగా ఉండు” అని సలహా ఇచ్చారు



దాంతో ఆమె మండిపడి “పెళ్ళి ఎప్పుడైనా చేసుకోవచ్చు, ముందు దేశానికి స్వాతంత్ర్యం రావాలి, ఆ తరువాత స్త్రీకి స్వాతంత్ర్యం రావాలి  ఇవి రెండూ సాధించేదాకా నేను నేను కాదు, ఒక శక్తిని ’ అంటూ ముందుకు సాగారు






మహిళలు సమాజంలో అభివృద్ధి సాధించాలంటే చదువుమాత్రమే దోహదపడుతుందని ఆమె భావించి, ఎన్ని పనులున్నా ఆమె మెట్రిక్ పూర్తిచేసింది అనంతరం ఆంధ్రా యూనివర్సిటీలో బి ఎ, ఆపైన మద్రాసులో 1942లో బి.ఎల్ పూర్తి చేశారు.

దుర్గాబాయి పట్టుదల, క్రమశిక్షణ చూసి అందరూ ఆశ్చర్యపోయారు. ఏదైనా పని చేయాలంటే దుర్గాబాయిలా చేయాలి అని గాంధీజీ అనేవారు

మహిళల అభివృద్ధికి అంకితమైన దుర్గాబాయి మద్రాసులో ఆంధ్ర మహిళా సభ ప్రారంభించింది  మహిళల్లో చైతన్యం తెచ్చారు  ఒకపక్క లాయరుగా, మరోపక్క రాజకీయ నాయకురాలిగా పేరు తెచ్చుకుంది.

మహిళా సభను అభివృద్ధి పరుస్తూ అందులో 65 శాఖలను ప్రారంభించింది  హైదరాబాదులో కూడా శాఖను స్థాపించి, విద్య, వైద్యరంగాలలో 63శాఖలు స్థాపించారు  ఆమెకు శ్రీమతి సుగుణమణి తదితరులు చేదోడువాదోడుగా ఉండేవారు

ఆమె సేవా దృక్పధాన్ని గుర్తించిన నెహ్రూ, ఆమె కేంద్రంలో పనిచేయాలని కోరారు  దానికి ఆమె అంగీకరించి ప్లానింగ్ కమీషన్లో చేరారు



ఆ సమయంలో ఆర్ధికమంత్రిగా ఉన్న దేశ్‌ముఖ్‌గారితో పరిచయమైంది ఒకరి భావాలు ఒకరు అర్ధం చేసుకున్నాక అది పరిణయంగా మారింది నెహ్రూ ఆ పెళ్ళిని 1953 జనవరి 22న జరిపించారు ఆనాటి నుండి ఆమె దుర్గాబాయి దేశ్‌ముఖ్‌గా మారారు

దుర్గాబాయి దేశ్‌ముఖ్ మనదేశ మాణిక్యం ఆమెలో స్వయంకృషి లేకపోతే ఈనాడు స్త్రీలు ఇంకా వంటింటి కుందేళ్ళగానే ఉండిపోయేవారు అటువంటి ధీశాలి, దేశభక్తురాలు, నాయకురాళ్ళు మనదేశంలో ఇంకా రావాలి

దానికి ఒక్కటే మార్గం బాలికలు ఎట్టి పరిస్థితుల్లోను చదువు విడిచిపెట్టరాదు ప్రతి బాలికా స్వయంకృషితో దుర్గాబాయమ్మ స్థాయికి ఎదగాలి మనదేశాన్ని ఇంకా ముందుకి తీసుకుపోగలగాలి



# ఎదగడానికి ఏడుమెట్లు

ఎంత అందమైన బంగారు నగకైనా తయారీ సమయంలో కొలిమిలో కాలక తప్పదు. ఆపైన సుత్తి దెబ్బలు, సూది పోడుపులు కూడా తప్పవు. అప్పుడే అది అందమైన ఆభరణం అవుతుంది.

అదేవిధంగా బాలబాలికలు విజయం సాధించాలంటే ఏడు లక్షణాలు అలవాటు చేసుకోవాలి.

ఏ వ్యక్తికైనా విజయానికి మొదటి మెట్టు **క్రమశిక్షణ**. క్రమశిక్షణ కలవారు ఏ పనినైనా సాధించగలరు. దానికి తోడు **పట్టుదల** ఉంటే ఇక తిరుగులేదు.

విజయసాధనలో కొన్ని సమస్యలు తప్పవు. అదరక, బెదరక **మనోబలంతో** ముందుకు సాగాలి. కష్టాలు కలిగినప్పుడు ప్రయత్నం విరమించకూడదు. నిరుత్సాహపడకూడదు.

ఎన్ని అవాంతరాలు వచ్చినా **ఆత్మాభిమానం** వదలకూడదు. మన విలువలు కాపాడుకోవాలి.

మనదేశానికి మనమేం చెయ్యగలమో ఆలోచించి **దేశభక్తితో** ముందుకు సాగిపోవాలి.

విజయం అనేది గమ్యంకాదు. అదొక నిరంతర ప్రయాణం.

అందుకే ప్రతిక్షణం **స్వయంకృషితో** ఎవరికివారే ప్రేరణ కలిగించుకుంటూ సాగిపోవాలి.

విజయానికి చివరి మెట్టు అయిన **ఆత్మవిశ్వాసం** మీ వైఖరిగా మారి చివరకు విజయం సాధించగలరు. విజయం మీదే.

ఎప్పుడూ మీతోనే ఉండే మీ

బి.వి.పట్టాభిరామ్



Edhagadaniki Edu metlu-1
**KRAMASIKSHNA**
by
**Dr. B.V. Pattabhi Ram**

First Published in June, 2005
Artwork by **Srikhar**
Designed by **Purushoth Kumar**
Printed at **Sai Srinivasa Printers**, Hyd.
Published by **EMESCO BOOKS**
Eluru Road, VIJAYAWADA-2
Ph : 0866- 257 7498

Price : Rs.**30/-**

360.922